మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 146
పేజీలు : 3

సోమవారం 22 డిసెంబర్, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ




## రాష్ట్రపతి నిలయంలో ఎట్ హెూమ్ కార్యక్రమం

**టీ మీడియా డిసెంబర్ 21 ,హైదరాబాద్:**

బొలారంలోని రాష్ట్రపతి నిలయంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఎట్ హెూమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిషు?దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్రం, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులు, ప్రముఖులు పాల్గొన్నారు. శీతాకాల విడిది కోసం హైదరాబాద్‌కు వచ్చిన భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రముఖులకు తేనీటి విందుతో ఆతిథ్యమిచ్చారు. రాష్ట్రపతి ప్రతి ఏటా శీతాకాల విడిది కోసం హైదరాబాద్?కు వచ్చే ఆనవాయితీ ఉంది. వేసవి కాలం విడిది కోసం సిమ్లా వెళ్తుంటారు.

# ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్‌ఎస్టేట్ దందా



## సమైక్య రాష్ట్రంలో ఎక్కువ అన్యాయానికి పాలమూరు

### కాంగ్రెస్, టీడీపీలే తీవ్ర ద్రోహం చేశాయి

- విలేకరుల సమావేశంలో మాజీ సీఎం కేసీఆర్

**టీ మీడియా డిసెంబర్ 21 ,హైదరాబాద్ బ్యూరో :**

50 ఏళ్ల పరిపాలించిన కాంగ్రెస్, 20 ఏళ్ల పాలించిన టీడీపీ ప్రభుత్వాలు పాలమూరు జిల్లాకు తీరని ద్రోహం చేశాయని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మండిపడ్డారు. బీఆర్ఎస్ కార్యవర్గ సమావేశంలో ప్రధాన ఎజెండా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు అంశంపైనే జరిగిందని తెలిపారు. కేంద్రం, రాష్ట్రం పాలమూరు ప్రాజెక్టుకు చేసిన ద్రోహంపైనే ఈరోజు సమావేశంలో చర్చించామని వెల్లడించారు. సమైక్య రాష్ట్రంలో ఎక్కువ అన్యాయానికి గురైన జిల్లా పాలమూరేనని, 174 టీఎంసీల నీరు పాలమూరు జిల్లాకు సంబంధించిన ప్రాజెక్టులకు రావాల్సి ఉందని కేసీఆర్ అన్నారు.20 శాతం క్రైమ్?రేట్? పెరిగింది : ఈ కాంగ్రెస్ ప్రభుత్వం సర్వభ్రష్ట ప్రభుత్వమని కేసీఆర్ మండిపడ్డారు. జంటనగరాల్లో పట్టపగలే హత్యలు జరుగుతున్నా అడిగే దిక్కులేదన్నారు. ఎన్‌సీఆర్‌బీ నివేదిక ప్రకారమే తెలంగాణలో 20శాతం క్రైమ్‌రేట్ పెరిగిందన్నారు. పచ్చి అబద్ధాల వాగ్దానాలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పాటే తెలంగాణ, ప్రత్యేకించి పాలమూరు పాలిట పెనుశాపంగా మారిందని కేసీఆర్? అన్నారు.పాలమూరు జిల్లాలో క ృష్ణా?నది 300 కిలో మీటర్లు ప్రవహించినా అప్పట్లో 30 వేల ఎకరాలకు సాగునీరు అందలేదని కేసీఆర్? వివరించారు. బ్రిజేశ్ కుమార్ ట్రైబ్యునల్ ముందు తాము చాలా వాదించి, ఉద్యమ సమయంలో పాలమూరుకు జరిగిన అన్యాయం వివరించినట్లు తెలిపారు. రాష్ట్రాల మధ్య వివాదాలే పరిష్కరిస్తామని ట్రైబ్యునల్ చెప్పిందన్న కేసీఆర్? బచావత్ ట్రైబ్యునల్ పంపకాల్లో పాలమూరు గురించి స్పష్టంగా చెప్పారని పేర్కొన్నారు. పాలమూరు కోసం గంటెడు నీళ్లు అడిగిన వాళ్లే అప్పుడు లేరని కేసీఆర్ చెప్పారు. 1974లో బచావత్ ట్రైబ్యునల్ 17 టీఎంసీలు జూరాలకు సుమోటోగా కేటాయించినా దాన్ని పట్టించుకున్నవారే లేరని ధ్వజమెత్తారు.

**నా విమర్శలకు తట్టుకోలేకే**

పాలమూరు నుంచి ముంబయికి విస్తృతంగా వలసలు ఉండేవని, గోరటి వెంకన్న కూడా పాలమూరు వలసలపై పాట రాశారని కేసీఆర్ అన్నారు. సమైక్య రాష్ట్రంలోనే సమగ్రాభివ ృద్ధి పేరిట చంద్రబాబు సభలు పెట్టారన్నారు. జూరాల ప్రాజెక్టు కోసం పరిహారం డబ్బు చంద్రబాబు కట్టడం లేదని తన విమర్శలకు తట్టుకోలేక కరా?టకకు డబ్బు చెల్లించారన్నారు.తాను ఉద్యమం మొదలుపెట్టాక తొలిసారి జోగులాంబ గద్వాల పాదయాత్ర చేశినట్లు కేసీఆర్ తెలిపారు. ఎంతో అధ్యయనం చేశాకే జోగులాంబ- గద్వాల పాదయాత్ర చేశామన్నారు. ఉద్యమం తర్వాత తెలంగాణ ఏర్పాటైందని, తెలంగాణ వెనుకబడ్డ ప్రాంతం కాదు వెనుకకు నెట్టివేయబడ్డ రాష్ట్రమని పదే పదే చెప్పినట్లు గుర్తుకుచేశారు. ఆనాడు పాలమూరులో గంజి కేంద్రాలు పెట్టాల్సిన దుస్థితి వచ్చిందన్న కేసీఆర్ రాష్ట్రం వచ్చాక ప్రాజెక్టుల పరిస్థితిపై పూర్తి అధ్యయనం చేశామన్నారు.మా వ్యూహం ఇదే తుమ్మిళ్ల లిఫ్ట్ పూర్తి చేసి ఆర్డీఎస్ ద్వారా జరిగిన నష్టం భర్తీ చేశామన్న కేసీఆర్ భూగర జలాల ద్వారా మరో లక్షన్నర ఎకరాల ఆయకట్టు వచ్చిందని పేర్కొన్నారు. పాలమూరు జిల్లాకు 170 టీఎంసీలు తీసుకెళ్లాలన్నది బీఆర్ఎస్ సర్కారు వ్యూహమని, దానిలో భాగంగా చెరువుల లెక్కలు తీసి కేంద్రానికి సమర్పించామన్నారు. తాము పాలమూరు జిల్లాకు 90.81 టీఎంసీలు కేటాయించామన్నారు. పట్టిసీమ ద్వారా ఆంధ్రప్రదేశ్? ప్రభుత్వం 80 టీఎంసీల గోదావరి నీరు వాడుకుంటోందని చెప్పారు. ఆ 80 టీఎంసీలు బచావత్ ట్రైబ్యునల్ ద్వారా ఎగువ రాష్ట్రాలకు ఇస్తామని ఏపీ చెప్పిందని గుర్తుచేశారు. కరా?టక, మహారాష్ట్ర చెరో 20 టీఎంసీలు వాడుకుంటుండగా తెలంగాణకు రావాల్సిన 45 టీఎంసీలు పాలమూరుకు వాడుకోవాలని నిర?యించినట్లు తెలిపారు.

**మొదటికే ముప్పు వచ్చే పరిస్థితి**

పాలమూరుపై కేంద్రాన్ని ఎండగట్టి పెద్దఎత్తున ఉద్యమిస్తామని కేసీఆర్ తెలిపారు. భారీ బహిరంగ సభలు పెడుతున్నామని తాను సభలకు రానున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం నోరుమూసుకుని ఉంటే తామైనా పూనుకోవాలి కదా అని అన్నారు ఇవాళ్టి వరకూ ఒక కథ రేపటి నుంచి మరో కథ ఉంటుందన్నారు. ఈ ప్రభుత్వానికి కావాల్సినంత సమయం ఇచ్చామన్న ఆయన మొదటికే ముప్పు వచ్చే పరిస్థితి ఉందని ఇక ఉద్యమించక తప్పదని హెచ్చరించారు. ఈ ప్రభుత్వం ఎవరి ప్రయోజనాల కోసం ఉంది? అని ప్రశ్నించారు. తానే స్వయంగా రంగంలోకి దిగాలని నిర?యం తీసుకున్నట్లు కేసీఆర్ తెలిపారు.పాలమూరులో గ్రామగ్రామన డప్పుకొట్టి ఉద్యమించనున్నట్లు కేసీఆర్ చెప్పారు. తెలంగాణ కోసం ఎందాకైనా పోరాడతామని ఎలాంటి మొహమాటాలు ఉండవని స్పష్టం చేశారు. కళ్ల ముందే మోసం జరుగుతుంటే కేసీఆర్ ఎలా ఊరుకుంటాడు? అని పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం సర్వభ్రష్ట ప్రభుత్వమని, జంటనగరాల్లో పట్టపగలే హత్యలు జరుగుతున్నాయి అడిగే నాధుడేలేడని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంపై జనం రోజురోజుకూ విశ్వాసం కోల్పోతున్నారని చెప్పారు. చైనా తరహాలో ఫార్మా సిటీ కట్టాలని తాము భూమి సేకరించామని, 400 ఏళ్ల చరిత్రతో హైదరాబాద్ వైబ్రాంట్ సిటీ అయ్యిందన్నారు. హైదరాబాద్ నగరాన్ని ద ృష్టిలో పెట్టుకుని ఫార్మా సిటీ ప్లాన్ చేశామన్నారు ఫ్యూచర్ సిటీ పేరుతో జరిగేదంతా రియల్‌ఎస్టేట్ దందానే అని విమర్శలు గుప్పించారు. ఫార్మా సిటీ కోసమే వాడతామన్న నిబంధనతో భూసేకరణ చేశామన్నారు.

**అవన్నీ నిజమైతే లక్షల కోట్లు ఏవీ**

ఈ రాష్ట్రంలో ఏం జరుగుతోంది? మేం ఇలాంటి చిల్లరపనులు చేయలేదని కేసీఆర్ తెలిపారు. బిజినెస్ మీటింగ్‌లకు ఆద్యుడు చంద్రబాబని, ఆయన మొదటిసారి సీఎం అయినప్పుడు విశాఖలో బిజినెస్ మీటింగ్ పెట్టారన్నారు. అప్పట్లో విశాఖ ఎంవోయూల్లో వంట మనుషులు సంతకాలు పెట్టారు, అవన్నీ నిజమైతే లక్షల కోట్ల పెట్టుబడులు రావాలి కదా ప్రశ్నించారు.

**ఎక్కడికెళ్లినా నాపైనే శాపనార్థాలు**

తాము బిజినెస్ మీటింగ్‌లు పెట్టలేదన్న కేసీఆర్ మంచి పాలసీలతోనే పెట్టుబడుదారుల్నీ ఆకర్షించినట్లు తెలిపారు. గతంలో ఫాక్స్‌కాన్ కంపెనీ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తే రూ.3,000 కోట్లు ఎదురు ఇస్తామని మహారాష్ట్ర తీసుకుపోయిందన్నారు. కాంగ్రెస్? ప్రభుత్వం మహిళలకు ఇస్తామన్న రూ.2500 ఇవ్వలేదని ఇక కోటీశ్వరులను ఎలా చేస్తారు? అని ప్రశ్నించారు. తాము భూముల ధరలు పెంచగలిగామని నాలుగు ఎకరాలు ఉన్నవాడు ధీమాగా ఉండేవాడని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో భూముల ధరలు కుప్పకూలాయన్న కేసీఆర్? రైతులను, ఉద్యోగులను అందరినీ ఏడిపిస్తున్నారని ధ్వజమెత్తారు. అప్పులు కట్టలేకపోతున్నామని అంటే కాగ్ చెంపలు వాయించిందని గుర్తుచేశారు. ఎక్కడ మాట్లాడినా కేసీఆర్ చచ్చిపోవాలనే మాట్లాడతారా? అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడో కోపం వస్తే ఒక మాట అనొచ్చు కానీ ప్రతిసారీ నాపైనే శాపనార్థాలు పెడతారా? అని ఆక్షేపించారు.

## 2025లో భారత్‌ను కుదిపేసిన పలు దుర్ఘటనలు

- మహాకుంభ్, ఆర్‌సీబీ వేడుకల్లో తొక్కిసలాట
- 30 మందికి పైగా మరణం

**టి మీడియా, డిసెంబర్ 21, ఢిల్లీ బ్యూరో:**

ఈ ఏడాది దేశంలో అనేక విషాద ఘటనలు జరిగాయి. అహ్మదాబాద్ విమాన ప్రమాదం, వరదలు, క్లౌడ్ బరస్ట్, తొక్కిసలాటలు వల్ల వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ సంవత్సరం ప్రారంభంలో ప్రయాగ్ రాజ్ కుంభమేళాలో జరిగిన తొక్కిసలాట నుంచి ఇప్పటివరకు జరిగిన పలు విషాదకర ఘటనలపై ఓ లుక్కేద్దాం పదండి.

**కుంభమేళాలో తొక్కిసలాట**

ఈ ఏడాది జనవరి 29న ప్రయాగ్?రాజ్ మహాకుంభ్ మేళాలోని సంగం ప్రాంతంలో జరిగిన తొక్కిసలాటలో 30 మంది భక్తులు ప్రాణాలు విడిచారు. మరో 60 మంది గాయపడ్డారు. లక్షలాది మంది యాత్రికులు అమృత స్నానం చేసేందుకు రాగా ఈ తొక్కిసలాట జరిగింది. ఒక్కసారిగా భారీ సంఖ్యలో భక్తులు వచ్చేయడంతో అదుపు చేయడంలో అధికారులు విఫలమయ్యారు. దీంతో ఈ దుర్ఘటన జరిగింది.

**ఆర్‌సీబీ సంబరాల్లో విషాదం**

18 ఏళ్ల తర్వాత ఐపీఎల్ టైటిల్ ను ఆర్?సీబీ గెలిచింది. ఈ నేపథ్యంలో చిన్నస్వామి స్టేడియంలో ఆర్?సీబీ జట్టుకు సన్మాన కార్యక్రమాన్ని చేయాలని నిర్ణయించారు. దీంతో మైదానం వద్దకు భారీగా ఫ్యాన్స్ తరలివచ్చారు. ఈ క్రమంలో 2025 జూన్ 4న చేపట్టిన ఆర్?సీబీ విజయోత్సవ కార్యక్రమం కాస్త విషాదకరంగా మారిపోయింది. చిన్నస్వామి స్టేడియం సమీపంలో జరిగిన తొక్కిసలాటలో 11 మంది ప్రాణాలు విడవగా, అనేక మంది క్షతగాత్రులయ్యారు.



**అహ్మదాబాద్ ఎయిర్?ఇండియా ప్రమాదం**

అహ్మదాబాద్ నుంచి జూన్ 12న లండన్ బయలుదేరిన ఎయిర్ ఇండియా డ్రీమ్ లైనర్ విమానం టేకాఫ్ అయిన కొన్ని క్షణాల్లోనే కుప్పకూలింది. ఈ ఘటన సమయంలో విమానంలో 242 మంది ఉన్నారు. అందులో ఒకే ఒక్క వ్యక్తి మాత్రం ప్రాణాలతో బయటపడడం గమనార్హం. మిగతా 241 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇక, ఈ విమానం మెడికల్ కాలేజీ హాస్టల్ పై పడటంతో అందులోని పలువురు చనిపోయారు. మొత్తంగా ఈ దుర్ఘటనలో మృతుల సంఖ్య 270 పైనే ఉన్నట్లు గుజరాత్ ప్రభుత్వం తెలిపింది.

**ఫ్యాక్టరీలో పేలుడు**

తెలంగాణలోని సంగారెడ్డి జిల్లాలో సిగాచీ పరిశ్రమలో పేలుడు సంభవించడంతో 45 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఈ ఏడాది జూన్ 30న జరిగిందీ దుర్ఘటన.

**కూలిన వంతెన**

గుజరాత్ రాష్ట్రం వడోదర జిల్లాలో ఈ ఏడాది జులై 9న గంభీర వంతెన కూలిపోయింది. మహిసాగర్ నదిలో వాహనాలు పడిపోవడంతో 22 మంది ప్రాణాలు కోల్పోయారు. మరికొందర్ని అధికారులు రక్షించారు. ఈ ఘటన అప్పట్లో తీవ్ర సంచలనమైంది.

**ఉత్తరాఖండ్‌లో క్లౌడ్ బరస్ట్**

ఉత్తరకాశీలోని ధరాలీలో క్లౌడ్ బరస్ట్ ఈ ఏడాది ఆగస్టు 5న సంభవించింది. దీంతో కొండ చరియలు విరిగిపడ్డాయి. ఈ దురటనలో దాదాపు 70 మంది ప్రాణాలు విడిచారు. అలాగే వేలాది మంది నిరాశ్రయులయ్యారు. వందల కోట్ల రూపాయల నష్టం వాటిల్లింది. అప్రమత్తమైన అధికారులు వెంటనే సహాయక చర్యలు చేపట్టి బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

**వైష్ణో దేవీ టెంపుల్ వద్ద దుర్ఘటన**

ఈ ఏడాది ఆగస్టులో జమ్ముకశ్మీర్?లోని వైష్ణో దేవీ టెంపుల్ వద్ద భారీ వర్షాల కారణంగా కొండ చరియలు విరిగిపడ్డాయి. దీంతో 34 మంది యాత్రికులు మరణించారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఈ క్రమంలో అధికారులు యాత్రను తాత్కాలికంగా నిలిపివేశారు. పరిస్థితులు సద్దుమణిగాక మళ్లీ గుడిని తెరిచారు.

**పంజాబ్?లో వరదలు**

ఈ ఏడాది సెప్టెంబరులో పంజాబ్?ను వరదలు అతలాకుతలం చేశాయి. జమ్ముకశ్మీర్, హిమాచల్?ప్రదేశ్?లలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల కారణంగా సట్లెజ్, బియాస్, రావి నదులు ఉప్పొంగి ప్రవంచాయి. దీంతో పంజాబ్?లోని నదుల పరివాహక ప్రాంతాల్లో జనజీవనం స్తంభించిపోయింది. ఈ వరదల ప్రభావంతో 30 మందికి పైగా ప్రాణాలు విడిచారు. 1.48 లక్షల హెక్టార్లలో పంట భూములు వరద నీటిలో మునిగిపోయాయి. దీంతో భారీగా నష్టం వాటిల్లింది.

**విజయ్ ర్యాలీలో తొక్కిసలాట**

ఈ ఏడాది సెప్టెంబరు 27న టీవీకే పార్టీ అధ్యక్షుడు, సినీనటుడు విజయ్ కరూర్ లో నిర్వహించిన ప్రచార సభ తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. అక్కడ జరిగిన తొక్కిసలాటలో 41 మంది ప్రాణాలు విడిచారు. మరో 60 మందికిపైగా గాయపడ్డారు.

**బస్సు ప్రమాదం**

ఈ ఏడాది అక్టోబరు 24న ఆంధ్రప్రదేశ్?లోని కర్నూలు జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం జరిగింది. కర్నూలు శివారు చెట్ల మల్లాపురం వద్ద బస్సు తగలబడి 19 మంది సజీవ దహనమయ్యారు. ఈ దుర్ఘటన యావత్ దేశాన్ని కుదిపేసింది.

**గుడిలో తొక్కిసలాట**

కార్తీక మాసం సందర్భంగా ఈ ఏడాది నవంబరు 1న ఆంధ్రప్రదేశ్? శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గలోని వేంకటేశ్వరస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. దీంతో తొక్కిసలాట జరిగి 9 మంది భక్తులు ప్రాణాలు విడిచారు. అలాగే పలువురు గాయపడ్డారు.



3లో..

## 'ఎంజీనరేగా' స్థానంలో 'జీ రామ్ జీ'

### వీబీ జీ రామ్ జీ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

**టి మీడియా, డిసెంబర్ 21, ఢిల్లీ బ్యూరో:**

'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్-గ్రామీణ్' (వీబీ-జీ రామ్ జీ) బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదం తెలిపారు. దీంతో ఈ బిల్లు చట్టంగా మారింది. ఈ విషయాన్ని ఈ విషయాన్ని గ్రామీణాభివ ృద్ధి మంత్రిత్వ శాఖ వెల్లడించింది. గతంలో 100 రోజుల పని హామీ కల్పించిన



## నన్ను దూషించడమే కాంగ్రెస్ పని

- చనిపోవాలని శాపాలు
- చెక్ డ్యామ్‌లు పేల్చివేయడం దారుణం
- కేసీఆర్ అధ్యక్షతన బీఆర్‌ఎస్‌ఎల్పీ సమావేశం

**టీ మీడియా డిసెంబర్ 21 ,హైదరాబాద్ బ్యూరో:**

హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్?లో బీఆర్‌ఎస్‌ఎల్పీ, రాష్ట్ర కార్యవర్గ సమావేశం ప్రారంభమైంది. మాజీ సీఎం కేసీఆర్ అధ్యక్షతన ఈ సమావేశం జరుగుతోంది. ఈ సందర్భంగా మాట్లాడిన కేసీఆర్, తనను దూషించడమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిగా పెట్టుకుందని అసహనం వ్యక్తం చేశారు. తాను చనిపోవాలని శాపాలు పెట్టడమే వారి విధానంగా అర్థమవుతుందని ఆక్షేపించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్?ఎస్? పార్టీ మెరుగైన ఫలితాలు సాధించిందన్నారు. ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత స్పష్టంగా కనిపించిందన్న ఆయన, పార్టీ గుర్తులతో జరిగే

మిగతా 3లో..

## గెలిచినా ప్రతికూలత

- ఆశించిన స్థాయిలో సాధించని అధికార పార్టీ
- పంచాయతీ లతో క్షేత్రస్థాయి పరిస్థితులు

**టీ మీడియా డిసెంబర్ 21 ,హైదరాబాద్ బ్యూరో:**

పంచాయతీ ఎన్నికలు ఎట్టకేలకు ముగిశాయి. గత పది రోజులు రాష్ట్రమంతా హడావిడి వాతావరణం నెలకొన్నది. ఆయా పార్టీలు తమ మద్దతు దారుల తరఫున విస్త ృతంగా ప్రచారం చేసి గెలిపించుకున్నాయి. అయితే, పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సింహాభాగాన్ని కైవసం చేసుకున్నది. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ తన ఉనికి చాటుకోవడంతోపాటు రాజకీయ వర్గాలకు స్పష్టమైన సంకేతాలు ఇచ్చింది. ఏ రాష్ట్రంలోనైనా జరిగే ఉప, స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీకి అనుకూల ఫలితాలు రావడం సహజమే.తెలంగాణలోనూ కాంగ్రెస్ పార్టీకే అత్యధిక స్థానాలు వచ్చినప్పటికీ.. అధికార పార్టీ అంచనా వేసుకున్న స్థాయిలో మాత్రం సర్పంచ్ స్థానాలు గెలుచుకోలేకపోయింది. పంచాయతీ ఎన్నికల ఫలితాలు బీఆర్ఎస్ పార్టీకి గ్రామీణ స్థాయిలో ఉన్న బలాన్ని మరోసారి స్పష్టంగా నిరూపించాయి. అదే తరుణంలో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలు సాధిం చినప్పటికీ, క్షేత్రస్థాయిలో కొన్ని ప్రతికూల పరిస్థితులు కూడా బయటపడ్డాయి.

**చెక్కు చెదరని బీఆర్ఎస్ కేడర్..**

12వేల గ్రామాల్లో మూడు విడతలుగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించగా కాంగ్రెస్ పార్టీ సు మారు 50 శాతం స్థానాలు గెలుచుకోగా, బీఆర్ఎస్ పార్టీ దాదాపు 30 శాతం పంచాయతీలను కైవసం చేసుకుంది. వాస్తవానికి అధికారంలో ఉ న్న పార్టీకి కొంత మేర సానుకూలమైన వాతావర ణం ఉండటం

మిగతా 3లో..




# క్రమశిక్షణకు మారుపేరు జనసేవాదళ్

- **సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు**

**టి మీడియా , డిసెంబర్ 21, ఖమ్మం రూరల్ :**

యువతలో రాజకీయ సైదాంతిక క్రమశిక్షణకు మారుపేరు జన సేవాదళ్ అని సిపిఐ జిల్లా సమితి సభ్యులు భాగం హేమంతరావు అన్నారు. ఆదివారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఎదులాపురంలోని ఓపెన్ గ్రౌండ్లో రెండవ దశ శిక్షణా శిబిరాన్ని నిర్వహించారు. తొలుత అక్కడ ఏర్పాటు ఏఐవైఎఫ్ జెండాను ఆ సంఘం జిల్లా కార్యదర్శి ననాబాల రామక ృష? ఆవిష్కరించారు. ఈ సందరరేగా భాగం, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ... యువతలో రాజకీయ క్రమశిక్షణ కోసం చంద్ర రాజేశ్వరరావు జన సేవాదళ్ కు శ్రీకారం చుట్టారన్నారు. నాటి నుంచి యువతలో శారీరక ద ృఢత్వంతో పాటు మానసిక పరివర్తన, సమాజం పట్ల అవగాహన పెంపొందించుకోవడానికి దోహద పడిందన్నారు. జనాభాలో సగానికి పైగా కలిగిన యువత పాలక వర్గాల తీరుతో నైరాశ్యానికి గురవుతుందన్నారు. ఉపాధి, ఉద్యోగాల కల్పనలో పాలకులు విఫలం కావడంతో యువశక్తి నిర్వీర్యమవుతుందన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో యువత చైతన్యవంతమైన ఆలోచనలతో రాజకీయాల్లోకి రావాలని వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తులకు మద్దతుగా నిలవాల్సి ఉందన్నారు. నిరుద్యోగం పెరిగిన నేపథ్యంలో పాలకులు కర్మ సిద్ధాంతాన్ని బోధిస్తూ పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన తెలిపారు. సుదీర్ఘ కాలం పోరాటాలతో అనేక హక్కులను, సంక్షేమ పథకాలను



సాధించిన భారత కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవ ముగింపు ఉత్సవాలను జనవరి 18న ఖమ్మంలో జరగనున్నాయన్నారు. ఈ సందరరేగా జిల్లా వ్యాప్తంగా ఐదువేల మంది యువకులకు జన సేవాదళ్ శిక్షణ ఇస్తుమన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్రను నేటి తరానికి తెలియజేస్తూ సమస్యలపై జరిగే పోరాటాలకు సంబంధించి కార్యోన్ముఖులను చేయడమే లక్ష్యంగా శతాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. జన సేవాదళ్ రాష్ట్ర కన్వీనర్ పంజాల ఐలయ్య ఇన్స్పెక్టర్గా శిక్షణ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మామిండ్ల శ్రీనాధ్ రెడ్డి, ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు గణపారపు ఉపేందర్, మామిడాల కిరణ్ ఏఐవైఎఫ్ మండల సహాయ కార్యదర్శి, సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకట రెడ్డి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్,సిపిఐ ఖమ్మం జిల్లా సమితి సభ్యులు వెంపటి సురేందర్, సిపిఐ రూరల్ మండల కన్వీనర్ దండి రంగరావు, సిపిఐ ఖమ్మం రూరల్ మండలం నాయకులు వెన్నం భాస్కర్ మిడకంటి పెద్ద వెంకట్ రెడ్డి, రైతు సంఘం నాయకులు మామిడి శంకర్ రెడ్డి, 31వ డివిజన్ కార్యదర్శి దొంతగని వెంకన్న, మండల నాయకులు గణపరపు వీరన్న, రైతు సంఘం సీనియర్ నాయకులు మామిండ్ల నిరంజన్ రెడ్డి,మండల నాయకులు పొన్నెకంటి రామక ృష సిపిఐ సీనియర్ ఏఐవైఎఫ్ నాయకులు దొంతగాని ఉపేందర్, మండల ఏఐవైఎఫ్ సహాయ కార్యదర్శి, రెడ్డబోయిన వెంకటేష్, దండి రమేష్ ఏఐవైఎఫ్ మండల నాయకులు, మెల్లెచెరువు రవి,ఎఐటియుసి జిల్లా నాయకులు మెల్లెచెరువు గురవయ్య, ఏఐవైఎఫ్ సీనియర్ నాయకులు వెంపటి రాము మేళ్ళచెరువు సాయి ఏఐవైఎఫ్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## విజయవంతంగా మెగా లోక్ అదాలత్

- **న్యాయమూర్తి దీప్తి వేములు**

**టీ మీడియా డిసెంబర్ 21 , మధిర :**

విజయవంతంగా ముగిసిన మెగా లోక్ అదాలత్%ొా%1587కేసుల పరిష్కార%శీ%, 5,25,000 రూపాయల జరిమానా.. ఈ సందరరేగా న్యాయమూర్తి దీప్తి వేముల మాట్లాడుతూ ు "లోక్ అదాలత్లు న్యాయ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ప్రజలు కోర్టుల చుట్టూ తిరగకుండా, తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో పరస్పర అంగీకారంతో వివాదాలను పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్లు ఎంతో ఉపకరిస్తాయి. మెగా లోక్ అదాలత్ ద్వారా పాత కేసులు స్నేహపూర్వకంగా పరిష్కారమవడంతో కోర్టులపై భారం తగ్గడమే కాకుండా, ప్రజల్లో న్యాయ వ్యవస్థపై నమ్మకం మరింత పెరుగుతోంది" అని తెలిపారు. ఈ మెగా లోక్ అదాలత్లో 1587 కేసులు పరిష్కరించబడి, వాటి ద్వారా రూ.5,25,000 జరిమానా విధించబడింది అని న్యాయమూర్తి వెల్లడించారు. అదేవిధంగా దీరకాలంగా పెండింగ్ లో ఉన్న సివిల్ కేసులు న్యాయమూర్తి సమయ సూర్తీ తో పరిష్కరించారు . ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు అధికారులు,సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని , అందుకు సహకరించిన న్యాయవాదులను, పోలీసు అధికారులను, కోర్టు సిబ్బందిని న్యాయమూర్తి అభినందించారు.

# అంబరాన్నంటిన పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవాలు

**టీ మీడియా డిసెంబర్ 21 పెబ్బేరు:**



ఆదివారం పెబ్బేరు జడ్పీహెచ్ఎస్ లో 1977%-%78 పదో తరగతి పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవాలు అంబరాన్ని అంటాయి 47 ఏళ్ల తరవాత తమ క్లాసులోని పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక సాయిరాం పంక్షన్ హాల్లో కలుసుకున్నారు తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులకు గురు భక్తితో శాలువా పూల మాలలతో ఘనంగా సత్కరించి పాదాభివందనం చేశారు తమ బాల్యాన్ని నెమరేసుకున్నారు చిన్నతనలో వారు క్లాసు రూములో చేసిన అల్లరి పంతులు టీచరమ్మలతో తిన్న బెత్తం దెబ్బలను గుర్తు చేసుకొని మురిసిపోయారు 47 ఏళ్లుగా ఎవరికివారే ఉన్న అందరిని ఒకతాటి పైకి చేర్చేదుకు కొంతం నరేందర్ రెడ్డి రామేశ్వర్ రెడ్డి కృషి చేశారు క్లాసులో ఉన్న 40 మంది విద్యార్థులను ఒక చోట చేర్చి స్వర్ణోత్సవాలను విజయవంతం చేశారు పట్టణానికి చెందిన ప్రముఖులైన కృష్ణకుమార్ రెడ్డి జంబులాచారి షబ్బీర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు కార్యక్రమంలో గురువులు రామి రెడ్డి హనుమంత్ రెడ్డి రాఘవా చారి విమల టీచర్ విద్యార్థులు అఫ్సర్ శ్రీనివాసులు శెట్టి బాలయ్య కుతుబుద్దీన్ సుధాకర్ రెడ్డి కృష్ణయ్య హేమ సుందర్ రెడ్డి సర్వేశ్వర్ గౌడ్ అశోక్ రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి రఘువర్ధన్ హైమావతి సరళ సత్యా రెడ్డిచెన్నమ్మ కృష్ణా రెడ్డి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారురోడ్డు విస్తరణ పనుల్లో మిషన్ భగీరథ పైపులు ధ్వంసం టీ మీడియా డిసెంబర్ 21 ,మణుగూరు :సమితి సింగారం రోడ్డు విస్తరణ పనులలో భాగంగా భారీ చెట్లను తొలగిస్తున్న సమయంలో మిషన్ భగీరథకు సంబంధించిన నీటి పైపులు పగిలిపోయాయి. ఈ ఘటన కారణంగా గత మూడు రోజులుగా ఈ ప్రాంత ప్రజలకు మంచినీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది.ఆదివారం కావడంతో ఎక్కువ మంది ప్రజలు ఇళ్ల వద్దనే ఉండటంతో తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లలు కనీస అవసరాలకు కూడా నీళ్ల లేక అవస్థలు పడుతున్నారు.సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి పగిలిన పైపులను తక్షణమే మరమ్మతులు చేసి మంచినీటి సరఫరాను పునరుద్ధరించాలని స్థానికులు కోరుతున్నారు. నిర్లక్ష్యం కొనసాగితే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం..

- **జిల్లా ఇంచార్జి ప్రధాన న్యాయమూర్తి వెంపటి**

**టీ మీడియా, డిసెంబర్ 21,ఖమ్మం :**




లోక్ అదాలత్ కార్యక్రమం ద్వారా ప్రజలకు సత్వర న్యాయం దొరుకుతుందని జిల్లా ఇంచార్జ్ ప్రధాన న్యాయమూర్తి, రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి అపర? తెలిపారు. రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం ఆదివారం న్యాయ సేవా సదన్ లో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ ను జిల్లా ఇంచార్జి ప్రధాన న్యాయమూర్తి ప్రారంభించారు. ఈ సందరరేగా ఇంచార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి వెంపటి అపర? మాట్లాడుతూలి రాజీ పడదగిన అన్ని క్రిమినల్, చెక్ బౌన్స్, మోటార్ ప్రమాద బీమా కేసులను అధిక సంఖ్యలో లోక్ అదాలత్ నందు పరిష్కరించడం జరిగిందని అన్నారు.న్యాయ సేవాధికారి సంస్థ ద్వారా ప్రీ లిటిగేషన్ కేసులు పరిష్కరించడం జరిగిందని, లోక్ అదాలత్ తో రాజీ చేసుకోవడం ద్వారా కక్షిదారులకు విలువైన సమయం, డబ్బు ఆదా అవుతుందన్నారు.లి కక్షిదారులు రాజీ పడడం ద్వారా ఇరు పక్షాలు గెలుపొందే అవకాశం ఉందన్నారు. ఇరుపక్షాలు గెలవడం ద్వారా ఇద్దరి మధ్య మంచి వాతావరణం నెలకొంటుందన్నారు. ఖమ్మం అడ్వకేట్ల సంఘం అధ్యక్షులు తొండపు వెంకటేశ్వరరావు మాట్లాడుతూలి లోక్ ఆదాలత్ ద్వారా ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కారానికి క ృషి చేసినట్లు తెలిపారు. ప్రత్యేక లోక్ అదాలత్ సహకరించిన భీమా కంపెనీలు, పోలీసులను అభినందించారు. ఈ సందరరేగా లోక్ అదాలత్ ద్వారా పరిష్కారమైన ఓ రోడ్డు ప్రమాద కేసులో బాధితుడు తేళ్ల నరేంద్ర సాయి యాక్సిడెంట్ వల్ల చేయి కోల్పోవడంతో శాశ్వత అంగవైకల్యం ఏర్పడడంతో పరిహారం కోసం జిల్లా కోర్టులో కేసు దాఖలు చేయడంతో పిటిషనర్ న్యాయవాది,ఇన్సూరెన్స్ కంపెనీ న్యాయవాది హరేందర్ రెడ్డి తో మాట్లాడి కేసు రాజీ చేయగా బాధితునికి నష్ట పరిహారంగా 39 లక్షల 50 వేలు ఇవ్వడానికి ఇన్సూరెన్స్ కంపెనీ అంగీకరించడంతో లోకదాలత్ అవార్డు బహుకరించి పూల మొక్క బహుకరించారులి. మరో రోడ్డు ప్రమాద కేసులో బాధితునికి 8 లక్షల రూపాయలు ఇవ్వడానికి ఇన్సూరెన్స్ కంపెనీ అంగీకరించడంతో న్యాయవాది బండారుపల్లి గంగాధర్, పిటిషనర్ న్యాయవాది దొబ్బల సురేష్ సమక్షంలో న్యాయమూర్తి అవార్డు బహుకరించారు. ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి గోడిసెల అఖిల 81 కేసు పరిష్కరించారు. న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో కక్షిదారులకు భోజన సదుపాయం కల్పించారు. లోక్ అదాలత్ లో పరిష్కారమైన కేసులు సివిల్ 59, క్రిమినల్ 999, ప్రమాద బీమా కేసులు 63, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 6394, కుటుంబ తగాదాలు 20, బ్యాంక్ కేసులు 144, ఈపీలు, 09, చెక్ బౌన్స్ కేసులు, 370, సైబర్ క్రైమ్ కేసులు 37మొత్తంగా 8095 కేసులు పరిష్కారం అయ్యాయి.లి ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు రాం ప్రసాదరావు, సీనయ్య, మురళీమోహన్, శివరంజని, దీప, రజిని, బిందుప్రియ, మాధవి, అఖిల, పబ్లిక్ ప్రాసిక్యూటర్ శంకర్, ఇన్సూరెన్స్ ప్రతినిధులు, పోలీస్, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

# బాధితుడి కుటుంబానికి ఎల్వోసి అందజేత

**టీ మీడియా డిసెంబర్ 21, పెబ్బేరు:**



ఆదివారంపెబ్బేరు మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన మసీద్ రాజు కొన్ని రోజుల క్రింద రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్లోని నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు చికిత్సకు అవసరమైన ఖర్చుల కోసం రంగాపురం కాంగ్రెస్ నాయకులు బి రాంచంద్రారెడ్డి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి తెలుపగా తక్షణమే రూ.2.50 లక్షలకు ఎల్వోసి మంజూరు చేశారు ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి రంగాపురం గ్రామ సీనియర్ నాయకులు బి రాంచంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



# గురుకులాల సమయసారనినీ మార్పిస్తాం


- **ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి**

**టీ మీడియా డిసెంబర్ 21 ,ఖమ్మం :**

ఎస్ఎఫ్ఎస్ బల్లేపల్లిలో జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ఇన్స్పైర్ కార్యక్రమం ప్రారంభానికి అతిథిగా వచ్చిన సింగల్ శ్రీపాల్ రెడ్డి కి ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు . సైన్స్ ఫెయిర్ ప్రారంభ అనంతరం ఖమ్మం లోని బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించారు . పాఠశాల ప్రిన్సిపాల్ తుమ్మల దుర్గా నాయకత్వంలో సెమి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీశ్రీపాల్ రెడ్డి గురుకుల సాంప్రదాయం ప్రకారంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ గురుకుల పాఠశాలల సమస్యలు పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇస్తానని ముఖ్యంగా సమయసారని మార్చడం కోసం త్వరలో ఉత్తర్వులు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు . అదేవిధంగా ఉపాధ్యాయులు తరగతి గదికే పరిమితం కావాలని బోధనేతర పనులకు ఉపాధ్యాయులకు సంబంధం ఉండకూడదని వారు కోరారు . జీరో వన్ జీరో ద్వారా వేతనాలు ఇప్పిస్తామని హాస్టళ్లకు కేర్ టేకర్లను నియమించేందుకు కృషి చేస్తానని వారు పేర్కొన్నారు . వారి వెంట పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు కట్ట శేఖర్ రావు , మాజీ అధ్యక్షులు వై వి ఇతర నాయకులు గుడిపూడి శ్రీనివాసరావు , రెబ్బ శ్రీనివాసరావు , లింగం సతీష్ , జ సోమల పెన్షనర్ల సంఘం నాయకులు కందుల వెంకట నర్సయ్య తదితరులు పాల్గొన్నారు . పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుమ్మల విజయదుర్గ , ఉపాధ్యాయులు కిరణ్మయి , సుమతి , జ్యోతి లు పాల్గొన్నారు .

# రోడ్డు విస్తరణ పనుల్లో మిషన్ భగీరథ పైపులు ధ్వంసం

**టీ మీడియా డిసెంబర్ 21 ,మణుగూరు :**



సమితి సింగారం రోడ్డు విస్తరణ పనులలో భాగంగా భారీ చెట్లను తొలగిస్తున్న సమయంలో మిషన్ భగీరథకు సంబంధించిన నీటి పైపులు పగిలిపోయాయి. ఈ ఘటన కారణంగా గత మూడు రోజులుగా ఈ ప్రాంత ప్రజలకు మంచినీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది.ఆదివారం కావడంతో ఎక్కువ మంది ప్రజలు ఇళ్ల వద్దనే ఉండటంతో తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లలు కనీస అవసరాలకు కూడా నీళ్ల లేక అవస్థలు పడుతున్నారు.సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి పగిలిన పైపులను తక్షణమే మరమ్మతులు చేసి మంచినీటి సరఫరాను పునరుద్ధరించాలని స్థానికులు కోరుతున్నారు. నిర్లక్ష్యం కొనసాగితే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రజలు హెచ్చరిస్తున్నారు.



# పేరేపల్లిలో ఎన్ఎస్ఎస్ శిబిరం

- **పారిశుద్ధ్య పనులు నిర్వహించిన కళాశాల విద్యార్థులు**

**టీ మీడియా , డిసెంబర్ 21,సింగరేణి(కారేపల్లి) :**

కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో పేరేపల్లి లో శీతాకాల శిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలో పారిశుధ్యం పనులను నిర్వహించారు. వీధులను ఊడ్చి గ్రామస్తులను చైతన్యం చేశారు. ఈ సందరరేగా గ్రామస్తులకు రక్తహీనత,పారిశుధ్యం లోపం పై విశ్రాంత సిహెచ్ఓ రమ కుమారి అవగాహన కల్పించారు. మహిళలకు ఐరన్ లోపంతో రక్తహీనత కు గురవుతారని ఐరన్ లోపానికి ఆకుకూరలు, సీ విటమిన్ గల వాటిని ఎక్కువ తీసుకోవాలని సూచించారు. బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయకుండా వ్యక్తిగతం మరుగుదొడ్లు వాడాలని, వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించాలని, భోజనానికి ముందు మల విసర్జన తర్వాత చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు , ప్రిన్సిపాల్ ఎన్.విజయ కుమారి ప్రోగ్రాం అధికారిని సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ భవనం ఏర్పాటు చేయాలి

- **రిటైర్డ్ టీచర్ ఉప్పలయ్య**

**టి మీడియ డిసెంబరు 21 నెల్లికుదురు:**



మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం నర్సింహుల గూడెంలో గ్రంథాలయం కోసం భవనం నిర్మించాలని రిటైర్డ్ టీచర్, ప్రక ృతి సంరక్షణ సేవా సమితి అధ్యక్షులు బండారి ఉప్పలయ్య సంబంధిత అధికారులను కోరారు.ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తమ సొంత ఖర్చులతో గ్రామస్తుల కోసం4గు సం.ల క్రితం సుమారు 300 పుస్తకాలతో గ్రామపంచాయతీ కార్యాలయం లోని ఓ గదిలో గ్రంథాలయం ఏర్పాటు చేశామన్నారు.ఓ దినపత్రికను సైతం తెప్పిస్తున్నట్లు తెలిపారు.గ్రామపంచాయతీ కార్యాలయం చిన్నది కావడంతో పాలక మండలికి ఇబ్బంది కలుగుతోంది.ప్రభుత్వం గ్రంథాలయం కోసం భవనం ఏర్పాటు చేసి ఉద్యోగిని కేటాయించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశామని,ఎమ్మెల్యే డా. మురళి నాయక్ కు సైతం రెండు మార్లు దరఖాస్తు ఇచ్చామని అయినప్పటికీ గ్రంథాలయ ఏర్పాటుకు అడుగులు పడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వెంటనే గ్రామంలో గ్రంథాలయ భవనం నిర్మించాలని ఆయన ఎమ్మెల్యేలు కలెక్టర్ ను కోరారు.

## జిల్లా స్థాయిలో ప్రతిభ చాటిన శ్రీనిధి స్కూల్ విద్యార్థులు

**టీ మీడియా, డిసెంబర్ 21, మధిర :**



ఖమ్మం జిల్లా మధిర పట్టణంలోని సాంస్కృతిక కళా వేదిక నందు ఆదివారం సుమిత్ర యూత్ అసోసియేషన్ వారు జిల్లా స్థాయిలో నిర్వహించిన సత్య హరిచంద్ర పద్య పఠన పోటీలలో మధిర పట్టణానికి చెందిన శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సీనియర్,జూనియర్,సబ్ జూనియర్ విభాగాలలో రుమాన సఫేరా,ప్రణవి,సహస్ర ప్రథమ,త ృతీయ,కన్సోలేషన్ బహుమతులు సాధించడం జరిగింది ఈ సందరరేగా సంస్థ నిర్వాహకులు వారికి ప్రశంస పత్రాలు,మెమొంటో,నగదు బహుమతులను అందజేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు

- **ఒకరు మృతి**

**టీ మీడియా డిసెంబర్ 21 ,ఖమ్మం రూరల్:**



ఖమ్మం - వరంగల్ జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని ఆర్టీసీ బస్సు ఢీ కొట్టిన ఘటనలో ఒక్కరు మృతి చెందగా, బస్సులో ప్రయాణిస్తున్న ముప్పై మందకి స్వల్ప గాయాలయైనట్లు ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి తెలిపారు.పోలీసుల కథనం ప్రకారం.. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం చంద్రుతండా వద్ద లారీ టైరు పంచార్ కావడంతో లారీ క్లీనర్ మరమ్మత్తులు చేస్తున్న క్రమంలో బోధన్ డిపో చెందిన ఆర్టీసీ బస్సు ఒంగోలు నుంచి నిజామాబాద్ వెళ్తూ లారీని వెనుక నుంచి ఢీ కొట్టింది. దీంతో లారీ టైరు మారుస్తున్న క్లినర్ నితీష్ కుమార్ రామ్ అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం తెలుసుకుని ఘటన స్థలాన్ని హుటాహుటన చేరుకున్న తిరుమలపాలెం ఎస్సై జగదీష్ గాయపడిన ప్రయాణికులను వైద్యశాలకు, మృతదేహాన్ని మార్చురీకి తరలించి, మృతుడు బీహారు కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. ట్రాఫిక్ క్లియర్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు.

## విజయవంతంగా మెగా లోక్ అదాలత్

**టీ మీడియా డిసెంబర్ 21 , మధిర :**





విజయవంతంగా ముగిసిన మెగా లోక్ అదాలత్%ొా%1587కేసుల పరిష్కార%శీ%, 5,25,000 రూపాయల జరిమానా.. ఈ సందర్భంగా న్యాయమూర్తి దీప్తి వేముల మాట్లాడుతూ ు "లోక్ అదాలత్లు న్యాయ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ప్రజలు కోర్టుల చుట్టూ తిరగకుండా, తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో పరస్పర అంగీకారంతో వివాదాలను పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్లు ఎంతో ఉపకరిస్తాయి. మెగా లోక్ అదాలత్ ద్వారా పాత కేసులు స్నేహపూర్వకంగా పరిష్కారమవడంతో కోర్టులపై భారం తగ్గడమే కాకుండా, ప్రజల్లో న్యాయ వ్యవస్థపై నమ్మకం మరింత పెరుగుతోంది" అని తెలిపారు. ఈ మెగా లోక్ అదాలత్లో 1587 కేసులు పరిష్కరించబడి, వాటి ద్వారా రూ.5,25,000 జరిమానా విధించబడింది అని న్యాయమూర్తి వెల్లడించారు. అదేవిధంగా దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న సివిల్ కేసులు న్యాయమూర్తి సమయ స్ఫూర్తి తో పరిష్కరించారు . ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు అధికారులు,సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని , అందుకు సహకరించిన న్యాయవాదులను, పోలీసు అధికారులను, కోర్టు సిబ్బందిని న్యాయమూర్తి అభినందించారు...

## గన్మెన్ ఆత్మహత్యాయత్నం..

- **స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్**

**టీ మీడియా డిసెంబర్ 21 ,హైదరాబాద్ బ్యూరో :**




తన గన్మెన్ కృష్ణ చైతన్య ఆత్మహత్యకు యత్నించిన ఘటనపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. ఈ విషయాన్ని సంచలనం చేయవద్దని కోరారు. ఎల్బీనగర్ కామినేనిలో చికిత్స పొందుతున్న కృష్ణ చైతన్యనుఉదయం కలిశానని తెలిపారు. కృష్ణ చైతన్య బతికే ఉన్నాడని.. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉందని వెల్లడించారు. సర్జరీ జరుగుతోందని.. బతికే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు.దాదాపు రెండేండ్ల క్రితం బెట్టింగ్ యాప్లు/గేమింగ్ యాప్లో ఆడి డబ్బులు పోగొట్టుకోవడంతో కృష్ణ చైతన్య ఆర్థిక ఇబ్బందుల్లో పడ్డాడని రంగనాథ్ తెలిపారు. అప్పుల కారణంగా అతని జీతంలో ఎక్కువ భాగం కట్ అవుతోందని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే అతను ఆత్మహత్యకు ప్రయత్నించాడని చెప్పారు. కృష్ణ చైతన్య ముందు నుంచి నాడీ సంబంధిత సమస్యలతోనూ బాధపడుతున్నాడని తెలిపారు. దాదాపు మూడు నెలల క్రితం చెప్పాపెట్టకుండా ఇంటి నుంచి వెళ్లిపోయాడని.. అప్పుడు హయత్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కూడా చేశారని తెలిపారు. అయితే.. విధుల్లో మాత్రం అతను బాగానే ఉంటాడని స్పష్టం చేశారు.

## రెండో రోజు ఏసీబీ అధికారుల సోదాలు

- **20 మంది ప్రైవేట్ ఏజెంట్లు అరెస్ట్**

**టీ మీడియా డిసెంబర్ 21 , ఖమ్మం:**




జిల్లాలో రెండో రోజు ఏసీబీ అధికారుల సోదాలు నిర్వహించారు. సుమారు 20 గంటల వాటు సోదాలు చేపట్టి 20 మంది ప్రైవేట్ ఏజెంట్లను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి పలు పేపర్లు, ఆర్సీలు, లైసెన్స్, రూ. 78 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. అలాగే రవాణా శాఖ అధికారుల ఇళ్లలో సైతం సోదాలు నిర్వహించారు.కాగా, జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఏసీబీ అధికారులు నిన్న మధ్యాహ్నం నుంచి తనిఖీలు చేపట్టిన విషయం తెలిసిందే. రవాణా శాఖలో జరుగుతున్న అక్రమ వసూళ్లు, వాహన రిజిస్ట్రేషన్, లైసెన్స్ జారీ వంటి పనుల కోసం మామూళ్లు వసూలు చేస్తున్నారనే ఆరోపణలతో ఖమ్మం ఏసీబీ డీఎస్పీ నేతృత్వంలో ఈ ఆపరేషన్ చేపట్టారు.




# అపజయాలను విజయాల సోపానం

- **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**టీ మీడియా డిసెంబర్ 21 ,ఖమ్మం:**

విద్యార్థులు అపజయాలను గుణపాఠంగా మల్చుకొని విజయాలను సోపానం వేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఆదివారం బల్లేపల్లి ఎస్ఎఫ్ఎస్ పాఠశాలలో జరుగుతున్న సైన్స్ ఫెయిర్ ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి అనేక అపజయాల నుంచి గుణపాఠం నేర్చుకుని రైట్ సోదరులు విమానాన్ని కనిపెట్టారని, అదే విధంగా మన ఇస్రో -ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ కూడా రెండు అపజయాల తర్వాత మాత్రమే చంద్రయాన్ 3 తో విజయం సాధించి చంద్రునిపై మన శాటిలైట్ దింపగలిగామని వివరించారు. స్థానికంగా లభించే పరిసరాల నుంచి ప్రపంచం మానవాళిని రక్షించే పెన్సిలిన్ తయారు చేసిన అలెగ్జాండర్ ఫ్లెమింగ్ గురించి వివరిస్తూ పిల్లలు తమ దైనందిన జీవితంలో ఎదురయ్యే సమస్యపరిష్కారాల దిశగా వారి ఆవిష్కరణలు ఉండాలని సూచించారు. 900 మంది విద్యార్థులతో ఎగ్జిక్యూటివ్ ప్రదర్శింపచేసి, పదిహేను వేల మందికి పైగా విద్యార్థులు వీక్షించిన సైన్స్ ఫెయిర్ ను అందించిన జిల్లా విద్యాశాఖను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి థీమ్ నుండి సీనియర్ విభాగంలో, జూనియర్ విభాగంలో మొదటి బహుమతి పొందిన వారు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ రెండు రోజులలో హాజరైన 4500 మంది విద్యార్థులకు భోజనాన్ని, ఆప్యాయ అతిధ్యాన్ని ఇచ్చి, ప్రైవేట్ పాఠశాలల యజమాన్యం వారు అందించి, అందరి మన్ననలు పొందారు. అనంతరం విజేతలకు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ మెమెంటో, ప్రశంసా పత్రాలు అందజేశారు. అంతకుముందు మధ్యాహ్నం సైన్స్ ఫెయిర్ ఇన్స్పైర్ ఎగ్జిబిషన్ ను వైరా శాసనసభ సభ్యులు రాందాస్ మాలోత్ సందర్శించి విద్యార్థిని విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యారు. అనేక ప్రదర్శనలు తిలకించి, వారు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారిణి చైతన్య జైని, జిల్లా సైన్స్ అధికారి ప్రభాకర్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 'ఎంజీనరేగా' స్థానంలో 'జీ రామ్ జీ'

(మొదటిపేజీ తరువాయి,...)

మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ చట్టం (ఎంజీఎన్ఆర్ఈజీఏ) స్థానంలో దీనిని తీసుకొచ్చారు.

**నిరసనల మధ్యే ఆమోదం**

గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైనవారికి ఏడాదిలో 125 రోజుల పాటు పని కల్పించే ఉద్దేశంతో కేంద్రం ఈ బిల్లును తీసుకొచ్చారు. ఈ బిల్లును ఇటీవల జరిగిన శీతాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టారు. ముందు లోక్?సభలో ప్రవేశపెట్టగా విపక్షాలు నిరసనలు చేపట్టాయి. ఈ ఆందోళనల మధ్యే డిసెంబర్ 18న లోక్?సభలో వీబీ జీ రామ్? జీ బిల్లుకు ఆమోదం పొందింది. తగినంత సమయం ఇవ్వకుండా హడావుడిగా బిల్లులకు ఆమోదం తెలపడం అప్రజాస్వామికమంటూ విపక్షాలు ఉభయసభల్లోనూ నిరసన తెలిపాయి. రెండు దశాబ్దాలుగా అమల్లో ఉన్న ఎంజీనరేగా చట్టాన్ని రద్దుచేయడం సరికాదంటూ ఆందోళన చేపట్టాయి. లోక్‌సభలో స్పీకర్ స్థానం వద్దకు వెళ్లి బిల్లు ప్రతుల్ని చించి విసిరేశాయి. ఈ బిల్లుపై దేశవ్యాప్తంగా నిరసనలు కూడా చేపట్టాయి. రూ.10-11 లక్షల కోట్లను కేవలం కూలీలకిచ్చే వేతనాలపై ఖర్చుపెట్టడం కాకుండా శాశ్వత ఆస్తుల్ని సమకూర్చాలనే ఉద్దేశంతో, ఎంతో లోతుగా చర్చించాకే బిల్లు తయారుచేశామని కేంద్ర మంత్రి చౌహాన్ విపక్షాలకు వివరణ ఇచ్చారు. అదే రోజు అర్ధరాత్రి దాటకా రాజ్యసభలో కూడా బిల్లుకు ఆమోదం లభించింది. అనంతరం ఈ బిల్లును రాష్ట్రపతి వద్దకు పంపగా డిసెంబర్ 21న (ఆదివారం) ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేశారు. దీంతో రెండు దశాబ్దాలు పాటు ఉన్న ఎంజీనరేగా స్థానంలో వీజీ జీ రామ్? జీ వచ్చింది. పల్లె ప్రాంత నిరుపేదలకు ఉపాధి కల్పించడం కోసం 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వం 'ఎన్ఆర్ఈజీఏ' చట్టాన్ని తీసుకొచ్చింది. తర్వాత 2009లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంగా పేరు మార్చారు. దీని కింద ప్రతి ఆర్థిక సంవత్సరంలో సభ్యులు శారీరక శ్రమ చేయడానికి స్వఛ్ఛందంగా ముందుకు వచ్చే ప్రతి కుటుంబానికి కనీసం 100 రోజుల హామీతో కూడిన వేతన ఉపాధిని అందించారు. ఇక కొత్తగా తీసుకొచ్చిన జీ రామ్? జీ బిల్లు ప్రకారం, పేరు మార్చడంతో పాటు ఉపాధి హామీ పథకం అమలులో గుణాత్మకమైన మార్పులను కేంద్రం తీసుకురానుంది. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి కుటుంబానికి సంవత్సరంలో కనీసం 125 రోజుల పాటు వేతనంతో కూడిన ఉపాధి కల్పించనున్నారు. అంతేకాకుండా ఒక రోజుకు ఇచ్చే కనీస వేతనాన్ని 240కి పెంచింది. దీని ద్వారా సుసంపన్న, సుస్థిర గ్రామీణాభివృద్ధిని సాధించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే పర్యవేక్షణకే కేంద్రానికే పరిమితం కానుంది. నిర్వహణ, జవాబుదారీతనం రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత. రైతులకు కూలీల లభ్యత పెరిగి కూలీరేట్లు నియంత్రణలో ఉండేందుకు వీలుగా వ్యవసాయ సీజన్లో 60 రోజులపాటు ఉపాధి హామీ పనులను నిలిపివేయాలని ప్రతిపాదించారు. ఉపాధి కల్పించడంతోపాటు నాలుగు ప్రాధాన్య రంగాల్లో చిరకాలం మన్నే మౌలికవసతుల కల్పనకు కొత్త చట్టం వీలు కల్పిస్తుంది. ప్రతిపనినీ వ్యూహాత్మక దృష్టితో చేపడతారు. జలభద్రత, మౌలికవసతుల కల్పన, జీవనోపాధి సృష్టి, వాతావరణ మార్పులను తట్టుకొని నిలిచే నిర్మాణ పనులపై దృష్టి సారించి వాటిద్వారా గ్రామీణ ప్రాంతాలకు ఉపయోగపడే ఆస్తులను కల్పిస్తారు. కూలీల డిజిటల్ హాజరు, డిజిటల్ చెల్లింపులతోపాటు డేటా ఆధారిత ప్రణాళికలకు ప్రాధాన్యమిస్తారు.



# శ్రీవారి భక్తుల భద్రతకు టీటీడీ పెద్దపీట..

- **పోలీస్ శాఖకు 20 బ్రెత్ అనలైజర్స్ అందజేత**

**టీ మీడియా డిసెంబర్ 21 ,తిరుపతి :**

తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల భద్రత చర్యల్లో భాగంగా జిల్లా పోలీసు యంత్రాంగానికి 20 బ్రెత్ అనలైజర్లు అందించినట్లు టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఘాట్ రోడ్లలో రోడ్డు ప్రమాదాల నివారణ, వాహనాల భద్రతకు టీటీడీ చర్యలు తీసుకుంటుందని వివరించారు. ఇందులో భాగంగా సుమారు రూ.8లక్షల విలువైన 20 బ్రెత్ ఎనలైజర్లు జిల్లా ఎస్పీ కి అందించినట్లు పేర్కొన్నారు. భక్తుల భద్రతకు టీటీడీ అత్యంత ప్రాధాన్యం ఇస్తు%శీ%దని , ఇందుకు కోసం పోలీస్ శాఖకు అత్యాధునిక పరికరాలు అందించేందుకు సిద్ధమని తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు బ్రెత్ అనలైజర్ల పనితీరును ఈవోకు వివరించారు. మొత్తం 20 పరికరాలలో తిరుమలలో 4, అలిపిరిలో 4, తిరుపతిలో 12 పోలీస్ శాఖ వినియోగిస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, తిరుమలకు చెందిన పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌తో సమన్యాయం

- **సుల్తానాబాద్ జడ్జి దుర్గం గణేశ్**

**టీ మీడియా డిసెంబర్ 21 , సుల్తానాబాద్:**




లోక్ అదాలత్ లతో ఇరు వర్గాలకు సమ న్యాయం అందుతుందని పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో ఆదివారం లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ లోక్ అదాలత్ లలో ఇరు పక్షాల అంగీకారంతో రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవచ్చని అన్నారు. ఈ సందర్భంగా పలు క్రిమినల్ కేసులు, కుటుంబ వివాదాలు, భూమి తగాదాలు, చెక్ బౌన్స్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులకు సంబంధించి దాదాపు 300 కేసులు పరిష్కరించారని కోర్టు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, ఏజీపీ దూడం ఆంజనేయులు, లోక్ అదాలత్ సభ్యులు మాదూరి ఆంజనేయులు, న్యాయవాదులు గూడెపు దివాకర్ రావు, ఆవుల లక్ష్మీరాజం, పడాల శ్రీరాములు, వొడ్నాల రవీందర్, జోగుల రమేష్ , ఆవుల శివకృష్ణ, సామల రాజేంద్ర ప్రసాద్, రుద్రారపు నర్సయ్య, వేముల స్నేహ, మదూరి పృథ్వీ, రాహుల్, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్పోరేటర్ కమర్తపు మురళీ పుట్టినరోజు

- **అన్నదానం, ఆర్థిక సహాయం**

**టీ మీడియా డిసెంబర్ 21 , ఖమ్మం :**



24వ డివిజన్ కార్పొరేటర్ , తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్తపు మురళీ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు . అనంతరం జిల్లా ప్రధాన ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న వరాల రాజేష్ కి వైద్య ఖర్చుల నిమిత్తం డాఎకూరపాటి ప్రదీప్ అన్న ద్వారా 24వ డివిజన్ కమర్తపు మురళీ ముఖ్య అనుచరుడు షేక్ గౌస్ రూ 5000/- అర్థిక సాహాయం అందజేయడం జరిగింది . ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో కుసుమ వెంకటేశ్వర్లు , కమర్తపు శ్రీధర్ , డివిజన్ నాయకులు గంగిశెట్టి శ్రీనివాస్ , రేఖా లక్ష్మణ్ , షేక్ లాల్ మహిళా నాయకురాలు రేఖ భార్గవి , మరికంటి అనూష , ఖమ్మం పట్టణ పద్మశాలి పెద్దలు చిలకమర్రి శ్రీనివాస్ బాబు , బండారు శ్రీను , పెండాం జనార్ధన్ , పులిపాటి సంపత్ , చెన్న నరేష్ , చందా వీరభద్రం , పెంటి వెంకటేశ్వర్లు , పంతంగి ఆశోక్ , గుర్రం కవి తదితరులు పాల్గొన్నారు

## డిప్టేషన్ ముసుగులో బదిలీల దాటవేత

- **సొంత మండలాలకే చేరే యత్నాలు**

**టీ మీడియా, డిసెంబర్ 21,ఖమ్మం :**




గతంలో అధికారిక ఉత్తర్వుల మేరకు ఇతర మండలాలకు బదిలీ అయిన గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఇప్పుడు డిప్టేషన్ పేరుతో మళ్లీ సొంత మండలాలకు చేరేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్న ఆరోపణలు ఖమ్మం జిల్లాలో వెల్లువెత్తుతున్నాయి. నిబంధనల ప్రకారం బదిలీలు అమలులో ఉన్నప్పటికీ, రాజకీయ పలుకుబడి, అంగబలం, అర్థబలం వినియోగించి పాత పోస్టింగ్‌ల వైపు అడుగులు వేస్తుండటం తీవ్ర చర్చకు దారి తీస్తోంది. ఇదే సమయంలో ఎలాంటి సిఫారసులు లేని కార్యదర్శులు మాత్రం దూర మండలాల్లోనే కొనసాగాల్సిన పరిస్థితి నెలకొనడం గమనార్హం. గత బదిలీల ఉద్దేశ్యాన్ని తుంగలో తొక్కుతూ సాగుతున్న ఈ డిప్టేషన్ యత్నాలపై జిల్లా స్థాయి అధికారులు చూసిచూడనట్టు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఈ ప్రక్రియ పంచాయతీ పరిపాలనపై ప్రతికూల ప్రభావం చూపుతోందని, తక్షణమే స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసి అందరికీ సమాన న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

## గ్రామాల అభివృద్ధిలో సర్పంచులే కీలకం

- **రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు**

**టీ మీడియా, డిసెంబర్ 21,మధిర :**



ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలం రేపల్లెవాడ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన మడుపల్లి అంబికా సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,ఖమ్మం డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ,ఖమ్మం డిసిసి మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర నియోజకవర్గం లో అత్యధికంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందారన్నారు.. పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు భాధ్యతాయుతంగా పనిచేసి గ్రామాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని అన్నారు.. రాబోయే ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని అన్నారు.

## బాధిత కుటుంబానికి దుప్పట్లు అందజేత..

**టి మీడియ డిసెంబర్ 21 ఇనుగుర్తి:**



ఇల్లు కాలిపోయి వీధిన పడిన కుటుంబానికి మండల కేంద్రం ఇనుగుర్తి కి చెందిన ఉపసర్పంచ్ సత్తూరి యాదగిరి ఆదివారం దుప్పట్లు అందజేశారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇనుగుర్తి గ్రామపంచాయతీ వర్కర్ పుర్రం బిక్షం గుడిసె శనివారం పూర్తిగా కాలిపోయి సామాగ్రి దగ్ధం కావడంతో సంబంధిత కుటుంబం చలిలో ఉండడాన్ని గమనించిన యాదగిరి వారికి కప్పుకోవడానికి దుప్పట్లు ఇచ్చి తన ఔధర్యాన్ని చాటుకున్నారు.

# గవర్నర్ పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

- **జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**టీ మీడియా డిసెంబర్ 21 ,వనపర్తి:**

రాష్ట్ర గవర్నర్ జిష?దేవ్ వర్మ ఈ నెల 23వ తేదీనవనపర్తి జిల్లా పర్యటనకు వస్తున్నందున అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని కానారేన్స్ హాల్లో ఈనెల 23వ తేదీన గవర్నర్ పర్యటనకు సంబంధించి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 23వ తేదీన 3.30 గంటలకు రాష్ట్ర గవర్నర్ జిల్లా పర్యటనకు విచ్చేస్తున్నట్లు తెలిపారు. గవర్నర్ పర్యటనకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతో ముఖాముఖీలో పాల్గొంటారని, అలాంటి వారిని గుర్తించి అందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని చెప్పారు. కార్యక్రమానికి జిల్లాలోని ప్రముఖులను ఆహ్వానించాలని ఆర్డీవోకు సూచించారు. ప్రొటోకాల్, బందోబస్తు, స్టాళ్ల సందర్శన, డయాస్, సౌండ్ సిస్టం, కరెంట్ సరఫరా తదితరవి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు.



విద్యార్థులతో సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారికి ఆదేశించారు. జిల్లా ప్రొఫైల్ తో పాటు వివిధ రంగాల్లో జిల్లా సాధించిన అభివృద్ధి గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేందుకు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డిఆర్డిఓ ఉమాదేవి, డీఎంహెచ్వో సాయినాథ్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# గెలిచినా ప్రతికూలత

(మొదటిపేజీ తరువాయి,...)

సహజమే. కానీ ఆశించిన మేర కాం గ్రెస్ పార్టీ సర్పంచులను గెలుచుకోలేకపోయింది. 2023 అసెంబ్లీ, 2024 పార్లమెంట్ ఎన్నికలతో పోల్చితే బీఆర్ఎస్ ఎంతో పుంజుకున్నట్టు తాజా పంచాయతీ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. అధికార కాంగ్రెస్ ప్రభావం ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ కేడర్ చెక్కు చెదరలేదు.

**ప్రజల్లో సానుకూలత...**

క్షేత్రస్థాయిలోని బలమైన కేడర్ బీఆర్ఎస్ పార్టీకి ప్రధాన బలంగా నిలుస్తోంది. గ్రామ పంచాయతీ నుంచి మండల స్థాయి వరకు పార్టీ కార్యకర్తలు నిరంతరంగా ప్రజల మధ్య ఉంటూ సమస్యలను ముందుకు తీసుకెళ్లడం బీఆర్ఎస్‌కు రాజకీయ ఆధిక్యతను ఇస్తోంది. అధికారంలో లేని పరిస్థితుల్లోనూ కేడర్ నిర్వీర్యం కాకుండా చురుకుగా కొనసాగడం ఈ ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది. పలు చోట్ల పార్టీ తరపున అధికారిక మద్దతు లేకపోయినా, స్వతంత్రులుగా బరిలో దిగి న బీఆర్ఎస్ అనుబంధ నేతలు విజయం సాధించడం కేడర్ బలం ఎంత పటిష్టమో చాటుతోంది. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు ప్రజల్లో నమ్మకాన్ని పెంచాయి.

**కాంగ్రెస్ గెలిచినా...**

ఇటీవలి పంచాయతీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీపై గ్రామీణ స్థాయిలో పెరుగుతున్న వ్యతిరేకతను బయటపెట్టాయి. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు, పాలన విధానాలపై ప్రజల్లో ఏర్పడిన సందేహాలు ఈ వ్యతిరేకతకు ప్రధాన కారణాలుగా రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఎన్నికల హామీల అమలులో జాప్యం ఓటర్లలో నిరాశను కలిగించింది. రైతులు, పేద వర్గాలు ఆశించిన స్థాయిలో తక్షణ ఫలితాలు కనిపించకపోవడంతో అసంతృప్తి వ్యక్తమైంది. పంచాయతీ ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు కాంగ్రెస్ పార్టీకి దక్కినప్పటికీ, క్షేత్రస్థాయిలో ఆ పార్టీ ఎదుర్కొంటున్న ప్రతికూల పరిస్థితులు స్పష్టంగా బయటపడ్డాయి. పలు చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులు తీవ్ర పోటీ ఎదుర్కోవడం, కొన్నిచోట్ల స్వల్ప తేడాతో గెలుపు సాధించడం క్షేత్రస్థాయిలో పార్టీ పట్టు అంత బలంగా లేదన్న భావనకు దారితీసిం ది. అధికార పార్టీ ఇచ్చిన హామీలు పూర్తి స్థాయిలో నెరవేరకపోవడంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొని ఉంది. ఈ ప్రతికూల పరిస్థితులు రాబోయే ఎన్నికల్లో కీలకంగా మారే అవకాశం ఉందన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

**ప్రతిపక్ష పాత్రలోనూ మెరుగైన పనితీరు**

అధికారంలో లేకపోయినా బీఆర్ఎస్ ప్రతిపక్షంగా తన రాజకీయ స్థానాన్ని స్పష్టంగా, ధృఢంగా కొనసాగించడం మరో కీలక అనుకూల అంశంగా మారింది. ప్రభుత్వ విధానాల్లో లోపాలు, ప్రజలకు నష్టం కలిగించే నిర?యాలపై నిరంతరం ప్రశ్నలు లేవనెత్తుతూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ఎండగడుతుంది. శాసనస భలోనూ, బయట ప్రజా వేదికలపైనా బీఆర్ఎస్ నాయకత్వం సమన్వయంతో స్పందించడం వల్ల పార్టీ గళం బలంగా వినిపించింది. రైతులు, ఉద్యోగులు, మహిళలు, పేద వర్గాలకు సంబంధించిన అంశాలపై స్పష్టమైన వైఖరి తీసుకోవడం ద్వారా బాధ్యతాయుత ప్రతిపక్షంగా బీఆర్ఎస్ గుర్తింపు పొందుతుంది. ఈ పట్టు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి కీలకంగా మారనున్నది.

## పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్య -వైరా ఎమ్మెల్యే

- **మైనార్టీ గురుకులం లో ముగిసిన జోనల్ క్రీడలు**


**టీ మీడియా , డిసెంబర్ 21, సింగరేణి (కారేపల్లి):**



పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించడానికి గురుకుల వ్యవస్థను పటిష‘ం చేస్తున్నట్లు వైరా ఎమ్మెల్యే మలోత్ రామదాసు నాయక్ అన్నారు. కారేపల్లి మైనార్టీ గురుకులంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న జోష్ -3 జోనల్ గేమ్స్ ఆదివారం ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి హాజరైన వైరా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. విద్యతోపాటు క్రీడల ఆవశ్యకతను గుర్తించి పాఠశాల స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు క్రీడా నిర్వహణకు పూనుకుందన్నారు. క్రీడా పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. ఖోఖో, వాలీబాల్, టెన్నికైట్, అథ్లెటిక్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్ఎల్సీ అరుణ కుమారి, సింగరేణి సీఐ సాగర్, ఎస్సై గోపి, జీపీ సెక్రటరీ కృష?వేణి, ప్రిన్సిపాల్స్ సావిత్రి, శైలజ, అఖిల, సీతామహాలక్ష్మి, అర్పిన్ ,బిపాషా, గీత, జ్యోతి, సంగీత తదితరులు పాల్గొన్నారు.

## పంటలు నష్ట పోయానని మనస్థాపనతో రైతు ఆత్మహత్య

**టీ మీడియా, డిసెంబర్ 21, సింగరేణి (కారేపల్లి) :**



అకాల వర్షాలతో పంటలు నష్టపోయి పెట్టుబడికి తెచ్చిన అప్పులు పెరిగిపోయాయనే మనస్థాపనతో రైతు పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన కారేపల్లి మండలం భల్లునగర్ తండాలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... భల్లునగర్ నగర్ తండా కు చెందిన రైతు గుగులోతు నంద్యా(54) గతేడాది మిర్చి తెగుళ్లతో దిగుబడి రాక అప్పులు మిగిల్చింది. ఈ ఏడాది అయినా పంటలు పండి అప్పులు తీరతాయని ఆశపడితే, ఈ ఏడాది వేసిన పత్తి, మిర్చి ఆకాల వర్షాలతో దెబ్బతిని పోయాయి. దీంతో మనస్థాపానికి గురైన రైతు నంద్య శుక్రవారం పురుగుల మందు సేవించాడు. దీనిని గమనించిన కుటుంబ సభ్యులు అతన్ని ఖమ్మం ప్రైవేటు ఆసుపత్రి తరలించి చికిత్స నిర్వహిస్తుండగా పరిస్థితి విషమించి ఆదివారం మృతిచెందాడు

## స్వాతంత్ర్య సమరయోధురాలు చావా సుగుణమ్మ మృతి

**టీ మీడియా, డిసెంబర్ 21, ఖమ్మం :**



స్వాతంత్ర్య సమరయోధురాలు, కమ్యూనిస్టు పార్టీ ప్రముఖ నాయకుడు చావా వెంకటేశ్వరరావు సతీమణి చావా సుగుణమ్మ (90) ఆదివారం మృతిచెందారు. ఆమె గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆమె కుమారుడు వేణు తిరుమలాయపాలెం సహకార సంఘం అధ్యక్షునిగా పనిచేస్తున్నారు. ఆమె మృతివార్త తెలిసిన వెంటనే సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు,జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి తదితరులు ఖమ్మం నెహ్రూ నగర్ లోని వారి స్వగృహంకు వెళ్లి మృతదేహంపై అరుణపతాకాన్ని ఉంచి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం నాయకురాలు బుగ్గవీటి సరళ, సిపిఐ నాయకులు చావా వెంకట్రావు తదితరులు ఉన్నారు. ఆమె అంత్యక్రియలు సోమవారం తిరుమలాయపాలెం మండలం కొక్కిరేణిలో ఉదయం 11 గంటలకు జరుగుతాయని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఒక ప్రకటనలో తెలిపాం

## నన్ను దూషించడమే కాంగ్రెస్ పని

(మొదటిపేజీ తరువాయి,...)

ఎన్నికలైతే బీఆర్ఎస్ సత్తా ఏంటో కాంగ్రెస్? ప్రభుత్వానికి తెలిసేదని పేర్కొన్నారు.

**ప్రజల ఆస్తుల విలువ తగ్గింది**

బీఆర్?ఎస్? పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తాము ఎక్కడా అహంకార వైఖరి ప్రదర్శించలేదని కేసీఆర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ఒక్క పాలసీని కూడా తేలేదన్నారు. హిల్ట్? పాలసీని మాత్రం రియల్ ఎస్టేట్ కోసమే తీసుకువచ్చిందని చెప్పారు. రాష్ట్రంలో ప్రజల ఆస్తుల విలువ పూర్తిగా తగ్గిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు యూరియా రైతుల ఇంటికి, చేను వద్దకు వచ్చేదన్న కేసీఆర్, ఇప్పుడు ఏకంగా యూరియా కోసం కుటుంబమంతా లైన్‌లో నిలబడే దారుణమైన పరిస్థితి నెలకొందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త పథకాలు ప్రకటించకపోగా, ఉన్న వాటిని ఆపేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు బుద్ధి చెప్పారు**

కాంగ్రెస్‌పై ప్రజా వ్యతిరేకత గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాల్లో కనిపించిందని కేసీఆర్ అన్నారు. బీఆర్?ఎస్ పార్టీ? మద్దతుదారుల గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. గర్వంతో ఎగిరే కొంతమంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారని అన్నారు. ఉమ్మడి ఏపీ మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి తీసుకొచ్చిన ఆరోగ్యశ్రీ పథకాన్ని బీఆర్?ఎస్? హాయాంలో అసెంబ్లీ వేదికగా ప్రశంసించామని కేసీఆర్ గుర్తుచేశారు. ఆరోగ్య శ్రీ మొత్తాన్ని రూ. 2 లక్షలు ఉంటే రూ.5 లక్షలకు పెంచామన్నారు. కానీ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తోంది? అని, కేసీఆర్ కిట్ లాంటి పథకాలను కూడా నిలిపివేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**చెక్ డ్యామ్‌లు పేల్చివేయడం దారుణం**

తెలంగాణలో బస్తీ దవాఖానాలను నిర్వీర్యం చేస్తున్నారని కేసీఆర్? మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను రాచి రంపాన పెడుతోందని ధ్వజమెత్తారు. రైతులకు నీళ్ల ఇచ్చే చెక్ డ్యామ్‌లను పేల్చివేయడం దారుణమన్న ఆయన మళ్లీ బీఆర్?ఎస్? అధికారంలోకి వచ్చాక కూల్చినవాళ్ల పాతాళంలో ఉన్నా పట్టుకొచ్చి శిక్షిస్తామని తీవ్రంగా హెచ్చరించారు. బీఆర్?ఎస్? ప్రభుత్వంలో పాలమూరు, నల్గొండ జిల్లాలను అద్భుతంగా తీర్చిదిద్దామని చెప్పారు. 90 శాతం పనులు పూర్తయిన పాలమూరు-రంగారెడ్డి సాగునీటి ప్రాజెక్టును ప్రభుత్వ పెద్దలు ఎందుకు పడావు పెట్టారు? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేవలం 10 శాతం పనులను ఎందుకు పూర్తి చేయడం లేదని నిలదీశారు.

**హాజరైన బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు**

ఈ సమావేశానికి మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాజ్యసభ ఎంపీలు సహా పలువురు కీలక నేతలు హాజరయ్యారు. నదీ జలాలు, ప్రాజెక్టులకు సంబంధించి ఉద్యమ కార్యాచరణ, రాష్ట్రంలో రైతుల సమస్యలు, ఇతర అంశాలపై చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. సమావేశం అనంతరం పలు విషయాలపై మాజీ సీఎం కేసీఆర్ మీడియాతో మాట్లాడనున్నారు.

## మాజీ మావోయిస్టు గాదె ఇన్నయ్య అరెస్ట్

**టీ మీడియా డిసెంబర్ 21 ,జాఫర్‌గఢ్ :**



సామాజిక ఉద్యమకారుడు గాదె ఇన్నయ్యను జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు ఆదివారం అరెస్ట్ చేశారు. జనగామ జిల్లా జాఫర్‌గఢ్ మండల కేంద్రంలో ఇన్నయ్య నిర్వహిస్తున్న అనాథాశ్రమానికి నాలుగు వాహనాల్లో వచ్చిన ఎన్ఐఏ అధికారులు ఆయనను అదుపులోకి తీసుకుని, మావోయిస్టులతో సంబంధాలపై విచారిస్తున్నారు. ఇటీవల మరణించిన మావోయిస్టు నేత కాతా రామచంద్రారెడ్డి అంత్యక్రియల్లో గాదె ఇన్నయ్య పాల్గొన్నట్లు సమాచారం. ఈ సందర్భంగా మావోయిస్టులకు మద్దతు ఇస్తున్నారని ఆరోపణలు రావడంతో ఆయనను అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై మరిన్ని వివరాలను సేకరిస్తున్నట్లు ఎన్ఐఏ అధికారులు తెలిపారు. కేసుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇంకా తెలియాల్సి ఉంది.